RNI NO. TELTEL201876342

# లోకంతీరు

సామాజిక, రాజకీయ దిన పత్రిక

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | సోమవారం | 26-08-2024 | పేజీలు : 06 | వెల ; 3.00






# బ్రహ్మ కుమారీస్-శాంతి సరోవరం 20 వ వార్షికోత్సవ వేడుక

## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్ట్ 25 ( లోకంతీరు ) :** యాంత్రికంగా మారిన ఆధునిక మానవ జీవితంలో శాంతి, సమాధానాలు తప్పనిసరి అవసరాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజాన్ని శాంతియుత మార్గంలో నడిపించడంలో బ్రహ్మ కుమారీస్ సంస్థ ఆశయాలకు దగ్గరగా తెలంగాణ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని తెలిపారు. రైతుల సంక్షేమం, డ్రగ్స్ వంటి మహమ్మారుల నుంచి యువతను కాపాడి, వారికి సాధికారత నేర్పడంలోనూ బ్రహ్మ కుమారీస్ మార్గాన్ని తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తోందని చెప్పారు. మౌంట్ అబూ (రాజస్థాన్) తర్వాత హైదరాబాద్ లో బ్రహ్మ కుమారీల శాంతి సరోవర్ ఉండటం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని "బ్రహ్మ కుమారీస్ - శాంతి సరోవరం" 20వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు , ఇతర ప్రజాప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రైతుల ఆత్మహత్యల్ని నివారించి, చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల రుణమాఫీకి రూ. 31వేల కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. యువత పెడదారులు పట్టకుండా, డ్రగ్స్ పేరు వింటేనే భయపడేలా నార్కోటిక్స్ టీమ్స్ ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని స్థాపించామని, ప్రముఖ పారిశ్రామికవేత్తల సారథ్యంలో ఈ యూనివర్సిటీ నడుస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. శాంతి సరోవరం లీజ్ పొడిగింపుతో సహా అన్ని విషయాల్లో బ్రహ్మ కుమారీలకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. మౌంట్ అబూలో జరగబోయే బ్రహ్మ కుమారీల గ్లోబల్ సదస్సులో పాల్గొంటానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.







# క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ

- వచ్చే ఏడాది నుంచే స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభం
- 2028 ఒలింపిక్స్ లో అత్యధిక మెడల్స్ తెలంగాణ నుంచి సాధించేలా కార్యాచరణ
- 2036 ఒలింపిక్స్ బిడ్ ఇండియాకు దక్కితే హైదరాబాద్ ప్రధాన వేదికగా ఉండేలా ప్రయత్నం
- హైదరాబాద్ మారథాన్ 2024 ముగింపు వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, ఆగస్ట్ 25 ( లోకంతీరు ) :** క్రీడలు, క్రీడల నిర్వహణకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 2036 ఒలింపిక్స్ నిర్వహణ అవకాశం ఇండియాకు దక్కితే గనుక హైదరాబాద్‌ను ప్రధాన వేదికగా ఉంచేలా ప్రయత్నాలు చేస్తున్నామని, ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కూడా అభ్యర్థించినట్లు వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్ ముగింపు వేడుకలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి మారథాన్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. హైదరాబాద్ మారథాన్ నిర్వాహకులను, స్పాన్సర్లను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. రాబోయే ఖేలో ఇండియా యువ క్రీడల నిర్వహణకు తెలంగాణకు అవకాశం ఇవ్వాలని కేంద్ర మంత్రిని కలిసి కోరిన విషయాన్ని వివరించారు. దేశంలో ఏ క్రీడలు జరిగినా తెలంగాణలో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతర్జాతీయ ఖ్యాతి గడించాల్సిన సందర్భాల్లో గత ప్రభుత్వాల ఫోకస్ తప్పడం వల్లే ఈ దేశానికే క్రీడల్లో ఆదర్శంగా నిలబడాల్సిన హైదరాబాద్ నగరం ఆ ప్రాధాన్యత నుంచి పక్కకు జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. క్రీడలకు మళ్లీ

2లో

# ధర్మ రక్షణ లాంటిదే చెరువుల పరిరక్షణ

- భగవద్గీత స్ఫూర్తి.. శ్రీకృష్ణుడే మార్గదర్శి
- జనహితం, భవిష్యత్ తరాల మేలు కోసం ఆక్రమణలపై యుద్ధం తప్పదు
- హైడ్రా విషయంలో ఒత్తిళ్లను పట్టించుకోం.. ఎంతటివారినైనా వదలం
- ప్రభుత్వ అస్పత్రుల్లో భోజనానికి హరే కృష్ణ సంస్థ సహకారం తీసుకుంటాం
- హరేకృష్ణ హెరిటేజ్ టవర్ శంకుస్థాపన మహోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్ట్ 25 ( లోకంతీరు ) :** జనహితం కోసం, భవిష్యత్ తరాల మేలు కోసం హైడ్రా ద్వారా చెరువుల పరిరక్షణను బృహత్తర బాధ్యతలా చేపట్టామని, ఇందులో రాజకీయ ఒత్తిళ్లకు తావు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. లేక్ సిటీగా వర్ధిల్లిన హైదరాబాద్ నగరానికి పూర్వవైభవం తీసుకొస్తామన్నారు. ప్రకృతి వనరులను కాపాడుకోకుంటే అనర్థాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని, భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకం కావొద్దంటే వర్తమానంలో కఠిన చర్యలు తప్పవన్నారు. భగవద్గీత స్ఫూర్తిగా శ్రీకృష్ణుడే మార్గదర్శిగా చెరువుల పరిరక్షణను ధర్మ రక్షణగా భావిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. "శతాబ్దాల కిందటే హైదరాబాద్ ను చెరువుల నగరం(లేక్ సిటీ)గా నాటి పాలకులు అభివృద్ధి చేశారు. కోట్లాది మందికి దాహార్తిని తీర్చిన చెరువుల పరిధిలో ఇవాళ కొందరు వ్యక్తులు విలాసాల కోసం ఫామ్ హౌస్ లు కట్టి వ్యర్థజలాలను వదులుతున్నారు. వీటిని విస్మరిస్తే మేము ప్రజా ప్రతినిధులుగా ఉండి కూడా వ్యర్థమే అవుతుంది. అందుకే చెరువుల పరిరక్షణకు పూనుకున్నాం. కురుక్షేత్ర యుద్ధ సందర్భంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధనల స్ఫూర్తితో చెరువుల ఆక్రమణలపై మా ప్రభుత్వం యుద్ధం చేస్తోంది. ఇది రాజకీయ కక్షల కోసం కానేకాదు. భవిష్యత్ తరాలు బాగుండాలనే సంకల్పంతో ముందుకు పోతున్నాం. హైడ్రా విషయంలో ఎవరు ఎన్ని ఒత్తిడులు తెచ్చినా పట్టించుకోం. చెరువుల ఆక్రమణదారులు ఎంతటివారైనా భరతం పడతాం. ధర్మాన్ని కాపాడాలన్న శ్రీకృష్ణుడి బోధనల స్ఫూర్తిగా మా ప్రభుత్వం ధర్మంవైపు నిలబడుతుంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కోకాపేటలో 430 అడుగుల ఎత్తుతో వైభవోపేతంగా నిర్మితం కానున్న హరే కృష్ణ హెరిటేజ్ టవర్ భవనానికి ముఖ్యమంత్రి

2లో

# మరోసారి చెబుతున్నా...

## ఎన్ కన్వెన్షన్ ను పట్టా భూమిలోనే నిర్మించాం

- హైదరాబాదులో ఎన్ కన్వెన్షన్ ను కూల్చివేసిన రేవంత్ రెడ్డి సర్కారు
- హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్న నాగార్జున
- ఒక్క సెంటు భూమిని కూడా ఆక్రమించలేదని తాజాగా ట్వీట్
- పుకార్లు ప్రచారం చేయొద్దని విజ్ఞప్తి

**హైదరాబాద్, ఆగస్ట్ 25 ( లోకంతీరు ) :** ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత అంశంపై సినీ నటుడు అక్కినేని నాగార్జున మరోసారి స్పందించారు.



తాము ఎలాంటి భూ ఆక్రమణలకు పాల్పడలేదని , అక్రమ నిర్మాణం చేపట్టలేదని పునరుద్ఘాటించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. "ప్రియమైన అభిమానులకు, శ్రేయోభిలాషులకు... సెలబ్రిటీలకు సంబంధించిన వార్తలంటే చాలు... వాటికి అతిశయోక్తులు జోడిస్తుంటారు, మరింత ప్రభావవంతంగా ఉండేందుకు ఊహాగానాలు ప్రచారం చేస్తారు. మరోసారి చెబుతున్నా... ఎన్ కన్వెన్షన్ ను పట్టా భూమిలోనే నిర్మించాం. అన్ని డాక్యుమెంట్లు ఉన్న భూమి అది. ఒక్క సెంటు భూమి కూడా ఆక్రమించలేదు. తుమ్మిడికుంట చెరువులో ఎలాంటి భూ ఆక్రమణలు జరగలేదని ఏపీ భూ సేకరణ చట్టం స్పెషల్ కోర్టు 2014 ఫిబ్రవరి 24న తీర్పు (ఎస్సార్. 3943/2011) వెలువరించింది. ఇప్పుడు హైకోర్టులో కూడా ప్రాథమిక వాదనలు వినిపించాం. నేను భూ చట్టానికి, తీర్పుకు కట్టుబడి ఉంటాను. అప్పటివరకు ఎలాంటి ఊహాగానాలు, పుకార్లు, వాస్తవాల వక్రీకరణ, తప్పుదారి పట్టించడం వంటి చర్యల జోలికి వెళ్లొద్దని మిమ్మల్నందరినీ హృదయపూర్వకంగా అర్థిస్తున్నాను" అంటూ నాగార్జున ట్వీట్ చేశారు.

లోకంతీరు

RNI NO. TELTEL2018 76342






నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ | సోమవారం | 26-08-2024 | పేజీలు : 06 | వెల ; 3.00

( మొదటి పేజీ తరువాయి )

# ధర్మ రక్షణ లాంటిదే చెరువుల పరిరక్షణ





శంఖుస్థాపన చేశారు. అనంతశేష స్థాపన పూజలో ముఖ్యమంత్రితో పాటు మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పలువురు ప్రజాప్రతినిధులు, హరే కృష్ణ ఉద్యమ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు. కాంక్రీట్ జంగల్ గా మారిన కోకాపేట ప్రాంతంలో హరే కృష్ణ హెరిటేజ్ భవనం ద్వారా యావత్ ప్రపంచానికి ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుందని, ఇలాంటి మహోత్తమ కార్యక్రమంలో పాల్గొనడం జన్మ సుకృతమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉస్మానియా, గాంధీ, నిమ్స్ తదితర ప్రభుత్వ ఆస్పత్రులల్లో భోజనం అందించేందుకు హరే కృష్ణ ఫౌండేషన్ సహకారం తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

( మొదటి పేజీ తరువాయి )

# క్రీడలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణ






పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. 2028 ఒలంపిక్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక మెడల్స్ సాధించాలన్న లక్ష్యంతో కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీని వచ్చే ఏడాది నుంచే ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ స్పోర్ట్స్ యూనివర్సిటీకి దక్షిణ కొరియా స్పోర్ట్స్ వర్సిటీ సహకారం తీసుకుంటున్నట్లు చెప్పారు. హైదరాబాద్ లోని స్టేడియాలను ఒలింపిక్స్ స్థాయికి అప్ గ్రేడ్ చేస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని క్రీడాప్రాంగణాల్లో సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

# నేడు శ్రీకృష్ణాష్టమి

## కలియుగ పురుషుడు కన్నయ్య లీలలు

**కామారెడ్డి ప్రతినిధి ,ఆగస్టు 25 ( లోకంతీరు ) :** ఆనాటి శ్రీకృష్ణ లీలలు ఎంత చెప్పినా తరగని చిలిపి చేష్టలు, అంతా అంతా కాదు ఎంతో మంది గోపికల తో ఆడుకున్న ఆజానుబావుడు, మహాభారతానికి సూత్రధారి కలియుగ పురుషుడు, కన్నయ్య లీలలు చెప్పని తరగని కథలు,ఒకనాడు పొద్దున్నే యశోద బాలకృష్ణుని లీలావిలాసాల గీతాలు ఆలపిస్తూ పెరుగు చిలుకుతోంది. హృదయం లో కృష్ణస్మరణం, వాక్కుతో గుణ సంకీర్తనం. ఇలా యశోద



మనో, వాక్, కాయాలు భగవత్సేవలో సంలగ్నమయ్యాయి. యశోద శుద్ధ భక్తి స్వరూపం. భగవం తుని బంధించగల భక్తి ఇదే! రోజూ ఆలస్యంగా లేచే కన్న య్య ముందుగానే మేల్కొని తల్లి వద్దకు వచ్చి కవ్వం కద లకుండా పట్టుకొని ‘అమ్మా ఆకలేస్తోంది పాలివ్వవే’ అం టూ పైటలాగుతూ తల్లిపై వాలి పోయాడు. యశోద కన్నయ్య ను ఒడిలోకి తీసుకొని ప్రేమగా జుట్టుదువ్వుతూపాలిస్తోంది. ఈలోగా పొయ్యి మీద పాలు పొం గు తూ ఉంటే వెంటనే పిల్లవా ణ్ని కింద దింపి పాల కుండ దించడానికి గబగబా వెళ్లింది. కడుపు నిండకుండా మధ్యలో దించి వెళ్లిందని కోపంతో కృష్ణు డు ఒక వాడిగల రాతితో పెరుగు కుండను పగుల గొట్టాడునిన్న తీసి దాచి ఉంచిన వెన్న వెతికి తింటూ పైపెచ్చు దొంగ కన్నీరు కారుస్తూ ఏడుపుమొదలెట్టాడు. పొయ్యి మీదపాలు దించి వచ్చిన యశోద పగిలిన పెరుగు కుండను చూసి లోపల నవ్వుకుంటూ. కొడుకు కని పించక పోయేటప్పటికి కంగా రుపడి వెతుకుతూ బయ ల్దేరింది. తిరగబడ్డ రోటిపై ఎక్కి నిలబడిఉట్టి మీద ఉన్న వెన్న తీసి కోతులకు పెడుతూ కోపం తో కనిపించాడు కన్నయ్య. చేత బెత్తం పట్టుకొని వస్తున్న మాతను చూచి. కాలిగజ్జెలు ఘల్లుఘల్లుమనిమోగుతుండగా భయపడుతున్నట్లుగా రోలు దిగి పారిపోసాగాడు. ఇరుగు పొరుగు గోపికలు నవ్వుతూ చూస్తూండగా యశోద కూడా బాలుని వెంటపడ్డది. యద్ చిభేతి స్వయం భయం భయానికే భయంకరుడైన భగవంతుడు భయపడి పరిగెత్తడమా ఏమి అపూర్వ లీలా ప్రదర్శనం మ హాయోగుల మనస్సులు కూడా వెంటపడి పట్టుకోలేని తన ము ద్దుల పట్టిని పట్టాలనే పట్టుద లతో పరమాత్మని వెంట పరుగిడుతున్న యశోద ఎంతపుణ్యాత్మురాలు ఆమె పరుగెత్తి పరుగె త్తి అలసిపోయింది కానీ కన్న య్యనుపట్టలేకపోయింది. ఎందుకని యశోద చేతిలో అహం కారమనే బెత్తం ఉన్నది. అహం కారంతో కూడిన భక్తి ఫలించ దు. అచ్యుతుడు అహంకారికి ఆమడ దూరంలో ఉంటాడు. దేవకీతనయునికిదైన్యం,దీనభావంఅంటేనే ఇష్టం. మీదు మిక్కిలిజీవుడుజడాన్ని,బెత్తంపట్టుకున్నంత వరకూ చైతన్య మూర్తి చేతికి చిక్కడు! ఇది వేదాంత భక్తి సిద్ధాంతం తల్లి కర్రపార వేయగానే తనయుడు వెనుకకుతిరిగిచూచాడు. ముఖదర్శనం కాగానే యశోదకు బాలకృష్ణుడు పట్టుబడ్డాడు. పట్టుకుందేగానీ తల్లికి కొట్ట డానికి చేతులు రాలేదు. కానీ రోటికి కట్టివెయ్యాలని మాత్రం పట్టుబట్టింది. ఆ లీలాగోపాల బాలుని ఐశ్వర్య శక్తి తెలియక పోవడం చేత రోటికి కట్టడానికి కన్నయ్య నడుము మొలకు ఒక తాడు కట్టబోగా అది రెండు అంగు ళాలు తగ్గింది. దానికి మరో తాడు కలిపి చుట్టినా రెండు అంగుళాలు తగ్గింది. ఇంటి లోని తాళ్లన్నీ కలిపి ముడి వేసినా కూడా మాల రెండు అంగుళాలు తగ్గడం వలన ము జ్జగాలు దాగి ఉన్న ఆ బుజ్జి కృష్ణుని చిరు బొజ్జ నుకట్ట లేక పోయింది. త్రిగుణాతీతుడు గుణాలతాళ్లచేబద్ధుడవుతాడాఇంద్రియాలకే బంధనం కానీ ఇంద్రియాలకు అధిపతి అయి న ఆ హృషీకేశునికి బంధముం టుందా? పశువులను బంధించే తాళ్లు పశుపతిని బంధించ గలవా? బాలకృష్ణుని మొల

3లో

# బాధిత కుటుంబలను పరామర్శించిన

## రాష్ట్ర కొఆపరేటీవ్ సొసైటీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

**బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 25 ( లోకంతీరు ) :** నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ సొసైటీ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గం లో పలు కుటుంబ



సభ్యులను పరామర్శించారు. మెండోర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తింటి ముత్యం రెడ్డి వాళ్ళ అమ్మమ్మ చనిపోవడం వాళ్ల కుటుంబ సభ్యులులను,వన్నెల్ బి గ్రామానికి చెందిన విట్టల్ వాళ్ళ అన్న చనిపోవడంతో వాళ్ళ కుటుంబ సభ్యులను,బాల్కొండ మాజీ సర్పంచ్ కాల శ్రీనివాస్ చనిపోవడంతో వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించరు,మొదటి సారి వన్నెల్ బీ వచ్చినందున పార్టీ కార్యాలయం లో సన్మానం చేసారు వా రి వెంట బాల్కొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, వన్నెల్ బీ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎల్లన్నగారి చిన్న దేవేందర్, గోజుర్ సంతోష్, గాదెపల్లి రాజు, మిట్టపల్లి సంతోష్ రెడ్డి,ఆర్మూర్ రాజు,లింబాద్రి,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్

## కాంగ్రెస్ పార్టీలో చేరిక





**బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 25 ( లోకంతీరు ) :** భీంగల్ మండలం జాగిర్యాల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మానస ఈరోజు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ప్రజాపాలనకు ఆకర్షితులై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిలో బాల్కొండ నియోజకవర్గంలో ముత్యాల సునీల్ కుమార్ బాటలో నడవడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఆయనతోపాటు విగ్నేష్ మాజీ వార్డ్ మెంబర్, శేఖర్ లక్ష్మీ రాజా గౌడ్, రాజేందర్, రాజన్న, మహమ్మద్ మరో 150 మంది ఉన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోధిరె స్వామి, జాగిర్యాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ,చిన్నారెడ్డి, పల్లే శేఖర్, గంగాధర్,రాజేశ్వర్ శివ నాయక్,రత్నం కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# రేవంత్ పాలన ప్రజా పాలన

## - సర్వేలో 72% ప్రజల సంతృప్తి..!
## - అంకన్నగారి నాగరాజ్ గౌడ్

**కామారెడ్డి ప్రతినిధి , ఆగస్టు 25 (లోకంతీరు) :** తెలంగాణాలో గత పదేళ్లుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం పట్టించుకోని ప్రజా సమస్యలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు పరిష్కరిస్తుందని కాంగ్రెస్



నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదరాబాద్ లో చెరువులను కబ్జా చేసి నిర్మించిన భవనాలను హైడ్రా ద్వారా ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా కూల్చేస్తున్నారన్నారు. యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ పట్ల కఠినంగా వ్యవహరిస్తూన్నారనీ, నాణ్యత లేని ఆహారం తయారు చేస్తున్న హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేస్తూ హోటళ్లలో ప్రజలకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణాలో అవినీతి అధికారుల పట్ల ఏసీబీ దూకుడు పెంచిందని అన్నారు. అన్ని శాఖల్లో అవినీతి అధికారుల్లో గుబులు మొదలయిందన్నారు. తెలంగాణలోని 72 శాతం మంది ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన పనితీరుపై సంతృప్తిగా ఉన్నారని ‘పల్స్ ఆఫ్ పీపుల్’ అనే సంస్థ ‘పల్స్ ఆఫ్ పీపుల్ ఇన్ తెలంగాణ’ పేరుతో నిర్వహించిన సర్వేలో వెల్లడైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, ప్రజా ప్రభుత్వం పని తీరుకు ఈ సర్వే నిదర్శనమని ఆయన అన్నారు. ఈమధ్యే తెలంగాణ లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ‘పల్స్ ఆఫ్ పిపుల్” సంస్థ నిర్వహించిన సర్వేలో ఉద్యోగులు, వ్యాపార వర్గాలు, శ్రామిక వర్గాలు, విద్యార్థులు, పురుషులు, మహిళలు పాల్గొన్నారని ఎనిమిది నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు అంచనాలకు మించి సంతృప్తి ఇచ్చిందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి పాలన పట్ల తెలంగాణ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయడం గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ప్రజా ప్రభుత్వంలో తన వంతు పాత్ర పోషిస్తూ తగు సలహాలు ఇస్తున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

లోకంతీరు
RNI NO. TELTEL201876342
కృష్ణాష్టమి శుభాకాంక్షలు 2024

నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ సోమవారం 26-08-2024 పేజీలు : 06 వెల : 3.00

# మూడో కళ్ళు సొసైటీ అక్రమాలపై బహిరంగ చర్చకు సిద్ధమా ?

- స్వామి గౌడే స్థానికేతరుడు ..
- 2022 వరకు భీంగల్ మండలం లో ఉపాధి హామీ కార్డు ...
- కార్మికులకు నెలకు 4000 వేతనం.. ఆ ముగ్గురికి 2లక్షల వేతనం
- సభ్యులకు అయిదు నెలలు అయిన అందని వేతనంహా
- సొసైటీ నుండే కారు డ్రైవర్లకు వేతనమా?
- ఆధార్ లతో సహా నిరూపణ చేసిన గౌడ సంఘం నాయకులు
- పోరాడిన వారికి కాకుండా కుటుంబ సభ్యులకు కార్మికులుగా అవకాశం



**నిజామాబాద్, ఆగస్టు 25 (లోకంతీరు) :** నిజామాబాద్ నగరంలోని భవానీ గీతా పారిశ్రామిక సహకార సంఘం సొసైటీలో జరిగిన జరుగుతున్న అక్రమాలపై బహిరంగంగా చర్చించడాని సిద్ధమేనా అని గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అన్నారు .ఆదివారం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మూడవ కళ్ళు సొసైటీకి చెందిన గౌడ కులస్తులతో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మూడవ కళ్ళు సొసైటీలో గీతా కార్మికుల పొట్టను కొట్టి సంఘం బైలాను తుంగలకు తొక్కేసి స్వామి గౌడ్ కోట్ల రూపాయల ఆస్తులు సంపాదించడం జరిగిందని, హైదరాబాదులో నాలుగు కోట్ల రూపాయల విల్లాను నిజామాబాద్ లో కోటి రూపాయలతో ఇల్లును మూడు కార్లను కొనుగోలు చేశారని డిపో యజమానులుగా చలామణి అవుతున్న మరో ఇద్దరు వ్యక్తులు కోట్ల రూపాయలు ఎక్కడి నుండి సంపాదించారని ప్రశ్నించారు. ఈ ముగ్గురు మాత్రాము నెలకు తల 2 లక్షల వేతనం తీసుకుంటు,కార్మికులకు కేవలం 4000 రూ, సబ్యులకు నెలకు 1000 ఇస్తూన్నారని, ఐదు నెలల నుండి సబ్యులకు ఆ వేయి రూపాయలు కూడా ఇవ్వడం లేదని అన్నారు.సొసైటీ బైలా ప్రకారం వచ్చిన లాభాలను 15% వాటాను కార్మికులకు పంచాలి , 25% లాభాలను గీతా కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించాలి , సొసైటీ పేరు మీద ఆస్తులు కూడా కట్టాలి కానీ సొసైటీ పేరు మీద ఒక్క గజం భూమి కూడా ఒక్క రూపాయి బ్యాంక్ బ్యాలెన్స్ కూడా లేకుండా చేసి వచ్చిన లాభాలు అంతా కూడా ఈ ముగ్గురే పంచుకోవడం జరిగిందని అన్నారు. నగరంలోని మొదటి రెండవ సొసైటీలో సభ్యత్వం లేని గౌడ కులస్తులను గీత కార్మికుల కోసం గత ప్రభుత్వం మూడవ కళ్ళు సొసైటీకి అనుమతులు ఇవ్వడం జరిగింది అని అనుమతులు వచ్చిన తర్వాత సొసైటీ కోసం పోరాడిన వ్యక్తులకు కాకుండా స్థానికేతరులైన స్వామిగౌడ్ తన బంధు బలగంతోటి నింపడం జరిగిందని వారికి సంబంధించిన ఆధారాలను మీడియా సమక్షంలో చూపించడం జరిగింది. ఈ ఆధారాలు తప్పయితే బహిరంగంగా చర్చించడానికి తాను సిద్ధమేనని నా ఆరోపణలు తప్పని నిరూపిస్తే ముక్కునేలకు రాస్తానని అన్నారు, వేరే జిల్లా వారికి ఓటర్ కార్డులు ఆధార్ కార్డులు ఉపాధి హామీ కార్డులు పెన్షన్ కార్డులు కలిగిన వ్యక్తుల వివరాలను అన్ని కూడా మీడియా సమక్షంలో ప్రదర్శిస్తున్నామని చూపెట్టడం జరిగింది ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ దిలీప్ ఎక్సైజ్ కోపరేటివ్ ఇన్స్పెక్టర్ రాహుల్ విచారణని పక్కదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. మేము ఫిర్యాదు చేసిన పత్రాలు అన్ని అందజేసిన కూడా ఆధారాలు ఇంకా ఇవ్వాలి మాకు ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు ,ఇంత జరిగినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తున్నారని మామూళ్ల మత్తులో కూడుకపోయి ఉన్నారని వారి పైన కూడా రాష్ట్రస్థాయి అధికారులకు సైతం ఫిర్యాదు చేయడానికి వెనుకాడబోమని స్థానికులకు గీతా కార్మికులుగా అవకాశం కల్పించాలని సొసైటీలో స్థిర నివాసం ఉన్నటువంటి గౌడ కులస్తులకు సభ్యత్వం కల్పించాలని అంతవరకూ పోరాటం ఇదేవిధంగా కొనసాగుతుందని అన్నారు. నెల



4లో

## మోర్తాడ్ మండల ప్రజలకు పోలీస్ వారి సూచన

**బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ,ఆగస్టు 25 ( లోకంతీరు ) :** మోర్తాడ్ మండల ప్రజలకు మోర్తాడ్ ఎస్సై విక్రమ్ నీటి ప్రవాహ హెచ్చరిక తెలియజేశారు పాలెం నుండి ధర్మోరా వెళ్లే చెక్ డాం దారిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉంది ఆ దారిలో వాహనదారులు ఎవరు వెళ్ళకూడదు వెళ్తే నీటి ప్రవాహానికి కొట్టుకుపోయే అవకాశం వుంది అని ఎస్సై విక్రమ్ విజ్ఞప్తి చేసారు.



## వాహనదారులు హెల్మెట్ ధరించాలని అవగాహన

**బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి , ఆగస్టు 25 ( లోకంతీరు ) :** బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో ప్రజలకు ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని హెడ్ కానిస్టేబుల్ జైవంత్ అవగాహన కల్పించారు , ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సాయికుమార్, హోంగార్డు మల్లేశం , తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం

**కామారెడ్డి ప్రతినిధి ,ఆగస్టు 25 (లోకంతీరు) :** హోపీఎంపీ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఫరీద్ పేట్ శ్రీనివాస్ పి ఎం పి కుటుంబమునకు 33 వేల ఆర్థిక సాయం అందించారు. కామారెడ్డి జిల్లా పి.ఎం.పి అసోసియేషన్ తరఫునుండా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శ్రీనివాస్ కుటుంబానికి 33 వేల నాలుగు వందల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పులగం మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గాడి పల్లి బాలకిషన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నక్క శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. డిచారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు గడీల చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

- మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
- జిల్లా నాయకులు రావుల ప్రభాకర్

**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 25 (లోకంతీరు) :** హోమున్నూరు కాపులకు జనాభా ప్రతిపాదన ప్రత్యేక కల్పించాలని మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు రావుల ప్రభాకర్ అన్నారు. ఆదివారం మాచారెడ్డి ఎక్స్ రోడ్లో మౌన పోరాట దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు రావుల ప్రభాకర్ మాట్లాడుతూ మున్నూరు కాపుల జనాభా ఎక్కువగా ఉంటుందని ఆ ప్రతిపాదికని తమకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని, మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. అనంతరం గజ్య నాయక్ తండా గ్రామ అధ్యక్షుడు ముదం నర్సింలు మాట్లాడుతూ తమ కులాన్ని ప్రభుత్వం గుర్తించి ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని సోమవారం మౌన దీక్ష చేశామనీ ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మున్నూరు కాపు సంగం అధ్యక్షులు కొండా దేవయ్య , జిల్లా అధ్యక్షులు మామిండ్ల అంజయ్య ఆదేశాల మేరకు, జిల్లా వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నీలం నర్సింలు. (మాచారెడ్డి ఎక్స్ రోడ్ ) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధ్యక్షులు మ్యాడం ప్రభాకర్, సలహా దారులు శ్రీకాంత్, శ్రీనివాస్, కల్పన, ముదాం లక్ష్మి, రాజమణి, క్రాంతి కుమార్, నవీన్, నిఖిల్, భరత్, సూరజ్, శివచరణ్ తదితరులు పాల్గొన్నారు.



( రెండవ పేజీ తరువాయి )

## నేడు శ్రీకృష్ణాష్టమి కలియుగ పురుషుడు కన్నయ్య లీలలు

పెరిగిందా అంటే లేదు. పోనీ, తాళ్లు పొట్టివి అయ్యాయా అంటే అదీలేదు.ఆశ్చర్యం నిత్యముక్తుడైన శ్రీకృష్ణ పరబ్రహ్మ యొక్క దివ్య దృష్టి సోకగానే తాడు కు కూడా ముక్తికలుగగా, దానికి బంధించే శక్తి నశించి పోయిందట పట్టుగొనన్ నాకు గాక పరులకు పశమేను తప్ప వీడిని ఇతరులెవరూ కట్టలేరు అని అహంకరించిన యశోద తనయుని కట్టలేక పోయింది.పరమాత్మను బధిం పగలి గేది ప్రేమ రజ్జువు మాత్రమే. అది కూడా ఆయనకు ఇష్ట మైతేనే! జీవునికి దేవునికి రెండుగుళాల దూరం. అహంకార మమకారాలు, రాగద్వే షాలు పాపపుణ్యాలనే ద్వంద్వాలే రెండంగుళాలు.ఇంతకన్నా ముఖ్యంగా భక్తు ని పరిశ్రమ పరాకాష్ఠకు చేరి పరిపక్వం కావాలి. రెండవది, భగవంతుని కృప కూడా వెల్లివిరియాలి. అప్పుడే రెండంగుళాల దూరం తొలగి భగవంతుడు బంధనం స్వీకరిస్తాడు.యశోద అలసి సొలసి పోయింది.తనను కట్టివేయాలనే పట్టుదలతో తంటాలు పడు తున్న తల్లి మీద తనయునికి కృపజాలి కలిగింది. తల్లి కష్టం చూడలేక 'కృపయాసీత్ స్వబంధనే' బాలకృష్ణుడు తనకు తానే బంధనం స్వీకరించి యశోదయా దామ్నా ఉదరే బద్ధః 'దామోదరుడు' అన్న గౌణ నామంతో ప్రసి ద్ధ దయ్యాడు. యశోద కృష్ణుని రోటికి కట్టివేసి ఇంటి పనులలో మునిగిపోయింది. భక్తులకు పట్టుబడి నట్లుగ భగవంతుడు జ్ఞానులకు గానీ, మౌనులకు గానీ, దానపరులకు గానీ, యోగీశ్వరులకు గానీ పట్టుబడడు గదా ! నిష్కపటమైన భక్తికే కట్టుబడతాను.



అని చెప్పడా నికే కన్నయ్య దామోదరుడు అయ్యాడు.

లోకంతీరు
RNI NO. TELTEL201876342






నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ సోమవారం 26-08-2024 పేజీలు : 06 వెల ; 3.00

( మూడవ పేజీ తరువాయి )

## మూడో కల్లు సొసైటీ

# అక్రమలపై బహిరంగ చర్చకు సిద్ధమా !

రోజులుగా అక్రమ ఆధార్ కార్డులపై జిల్లా కలెక్టర్ కు, పోలీస్ కమిషనర్ కు, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఇంతవరకు విచారణ మాత్రం ముందుకు సాగడం లేదని, ఈ అక్రమ ఆధార్ కార్డుల మార్ఫింగ్



పై కేంద్ర హోంశాఖకు యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా సైతం ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు గత ఎనిమిది సంవత్సరాలుగా సొసైటీ లాభాలపై చేస్తున్న ఆడిట్ రిపోర్టర్ సైతం, బయటపెట్టనున్నామని అన్నారు,చీఫ్ ప్రమోటర్ అక్రమ ఆస్తులపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కు ఫిర్యాదు చేస్తామన్నారు . తక్షణమే నూతన కార్మికులకు తీసుకోవాలని, కుల బహిష్కరణ చేసిన రాజగోపాల్ గౌడ్ ను ఆయన కల్లు దుకాణం ఆయనకు ఇచ్చి కులం లోకి తీసుకోవాలని సిరిగాధ స్వామి గౌడ్ కులం లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ విలేకరుల సమావేశంలో గౌడ సంఘం నాయకులు రాజగోపాల్ గౌడ్ సిరిగాథ స్వామి గౌడ్ ,బాబా గౌడ్ అశోక్ రాజ్ గౌడ్ , అఖిల్ గౌడ్ రాజ్ కుమార్ గౌడ్ సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలుకు ఏ నెగిటివ్ రక్తం అందజేత

- నిజామాబాద్ లో వారికి కావలసిన రక్తం దొరకకపోవడంతో కామారెడ్డిలో అందజేత
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి జిల్లా ,ఆగస్టు 25 (లోకంతీరు) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో అత్యవసరంగా శారద (60) సంవత్సరాల వృద్ధురాలికి ఏ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావాల్సిన రక్తం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దొరకకపోవడంతో వారికి కావలసిన రక్తాన్ని కామారెడ్డి రక్తదాతల సమూహ సలహాదారులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకటరమణ సహకారంతో అందజేసారు. ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో రక్త కొరతతో అన్ని రక్తనిధి కేంద్రాలలో రక్త నిల్వలు తగ్గిపోవడం జరిగిందని డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారికి కావలసిన ప్లేట్ లెట్స్ కూడా అందడం లేదన్నారు. రక్తదాతలు ఉన్నప్పటికీ అపోహల వలన ప్లేట్ లెట్స్ అందజేయడానికి ముందుకు రావడం లేదని, అపోహలు విడనాడి ముందుకు రావాలన్నారు. 23 వ సారి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన రమణకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నల తరఫున అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్, ఉపాధ్యక్షులు జమీల్, డాక్టర్ పుట్ల అనిల్, గంప ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కిరణ్, ఎర్రం చంద్రశేఖర్, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే పడకేసిన వైద్యం

## - విష జ్వరంతో మృతి చెందిన చిలుక నరేష్

**కామారెడ్డి ప్రతి నిధి , ఆగస్టు 25 ( లోకంతీరు ) :** ప్రభుత్వ నిర్లక్ష్యం అధికారుల అలసత్వం వల్ల సదాశివ నగర్ మండలంలోని గ్రామాల్లో విష జ్వరాలు సోకి వేలాదిమంది ఆసుపత్రి పాలై తీవ్ర అవస్థలు ఎదుర్కొంటుండగా గత 15 రోజుల్లో ముగ్గురు మృతి చెందారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు గత ప్రభుత్వంలో జూన్లోనే పారిశుద్ధ్య పనులు చేపట్టి గ్రామాల్లో మురికి కాలువలు శుభ్రం



చేయడం పిచ్చి మొక్కలకు మందులు కొట్టడం వల్ల దోమల నివారణ చేశారు కానీ ఈ ఏడాది అలాంటి పనులు గ్రామపంచాయతీలో నిర్వహించకపోవడం గ్రామాల్లో విష జ్వరాలను సోకి ప్రజల అవస్థలు పడుతూ ఉండడం వల్ల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు మండలంలోని బొంపల్లి గ్రామంలో గత 15 రోజుల్లో ఇద్దరు విద్యార్థులు వృత్తి చెందారంటే గ్రామంలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అలాగే మండల కేంద్రంలో ఆదివారం చిలుక నరేష్ అనే యువకుడు డెంగ్యూ బారిన పడి మృతి చెందడం ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుంది అంతేకాకుండా మండలంలోని ఉత్తనూర్ గ్రామంలో కూడా విష జ్వరాలు జోరందుకున్నాయి మండలంలో ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు అనారోగ్యం తో విష జ్వరాల బారినపడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఒక్క బొంపల్లి గ్రామంలోని 600 మంది విష జ్వరాల బారిన పడ్డారు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం శ్రద్ధ వహించి గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులపై దృష్టి పెట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు ప్రభుత్వ నిర్లక్ష్యం అధికారుల అలసత్వం వల్ల మృతి చెందిన కుటుంబాలకు 10 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లించాలని సదాశివ నగర్ మండలం మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు మండల బీసీ నాయకుడు సాయ గౌడ్ గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్ డిమాండ్ చేస్తున్నారు.

# కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి.
- గ్రామపంచాయతీల్లో మల్టీ పర్పస్ విధానంను రద్దుచేయాలి.
- తెలంగాణ ప్రగతిశీల వర్కర్స్ యూనియన్ డిమాండ్

**కామారెడ్డి ప్రతినిధి , ఆగస్టు 25 (లోకంతీరు) :** తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రామారెడ్డి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ



హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించకపోతే భవిష్యత్తులో కార్మిక వర్గం పెద్దఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.రాష్ట్ర వ్యాప్తంగా అలాగే కామారెడ్డి జిల్లా వ్యాపితంగా గత అనేక నెలలుగా జీతాలు రాక గ్రామపంచాయతీ కార్మికులు అవస్థలు పడుతున్న పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడం శోచ నియమం అన్నారు.మంత్రులు,ఎమ్మెల్యేలు లక్షల్లో ప్రతినెల జీతాలు తీసుకుంటూ గ్రామపంచాయతీ కార్మికులకు ఆకలితో అల్మడింపజేయడం తగదన్నారు. వెంటనే జిల్లా అధికారులు ప్రభుత్వ అధినేతలు చర్యలు తీసుకొని పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.మున్సిపాలిటీలో 60 జివో అమలు చేస్తూ గ్రామపంచాయతీకి వర్తింపచేయకపోవడం కార్మికుల శ్రమని పరోక్షంగా





దోచుకోవడం అని ఎద్దేవా చేసారు. 60 జీవో అమలు చేసి పిఆర్సి వర్తింపచేయాలని కోరారు. 12,769 గ్రామపంచాయతీలో సుమారు 60 వేల మంది పనిచేస్తున్న పీఎఫ్ వర్తింప చేయకపోవడం వల్ల ఈడీఎల్ అమలు కావట్లేదు,రిటర్మెంట్ అయిన తర్వాత పెన్షన్ కూడా వర్తించకపోవడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులందర్నీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించకపోతే కార్మిక లోకం నమ్మకు నహితం దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు రమేష్ మాట్లాడుతూ జిపి వర్కర్లకు ఈఎస్ఐ,గ్రాటియిటి చట్టాల్ని, ప్రతి కార్మికకు 5 లక్షలు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో అనేక మంది చనిపోయిన కుటుంబాలను జిల్లా, రాష్ట్ర అధికారులు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో వీధిన పడ్డాయి అన్నారు.కార్మికులకు శానిటేషన్ వస్తువులు, దుస్తులు ప్రతినెల రెగ్యులర్ గా ఇవ్వాలని స్థానిక అధికారుల నిర్లక్ష్యంతో అవి కూడా సకాలంలో అందించని అధికారులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి ఏ ప్రకాష్ ,బి కిషోర్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు జి సురేష్, సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ (ప్రజాపంథా) డివిజన్ నాయకులు, ఏఐపి కె ఎస్ జిల్లా నాయకులు ఎస్. కిషోర్, మండల నాయకులు కె .గోపాల్, శ్రీధర్, రాజేందర్, గంగరాజు, శివరాజు, రాకేష్ ,పాటి రాజాం, , లక్ష్మణ్, బాల్ రాజవ్వ, రాజమణి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ కమిటీ అధ్యక్షుడికి సన్మానం

**కామారెడ్డి, ఆగస్టు 25 (లోకంతీరు) :** ఆలయ కమిటీ అధ్యక్షున్ని అభినందించిన. మాజీ ఎంపీపీ, మాజీ



జడ్పీటీసీ,కామారెడ్డి పట్టణంలోని అయ్యప్ప ఆలయ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని కమిటీ అధ్యక్షుడు నస్కటి శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షుడు భూమేష్ సంయుక్త కార్యదర్శి గంజి సతీష్ గుప్తకు ఘనంగా సన్మానించారు. ముందుగా పాలకవర్గ ప్రమాణ స్వీకారం అనంతరం సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు గాంధారి మండల బారసా అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, గోకుల్ తండా లింబాద్రి నాయక్ యూత్ నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి నాయకులు గంజి శ్రీను పరమేష్ ను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి కృషిచేసి పేరు ప్రఖ్యాతులు పొందాలని ఆకాంక్షించారు.

# నేడు విశ్వహిందూ పరిషత్ ఆత్మీయ సమ్మేళనం

**రామారెడ్డి, ఆగస్టు 25 ( లోకంతీరు ) :** రామారెడ్డి మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు తెలిపారు. శ్రేయోభిలాషులకు, అయోధ్య అక్షింతల పంపిణీ కార్యక్రమంలో భాగస్వామ్యం అయిన కార్యకర్తలకు, ప్రతి కార్యక్రమానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారందరికీ ఆహ్వానం పలుకుతూ నేడు ముదిరాజ్ సంఘం కళ్యాణ మండపం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు





# బంజారుల సంస్కృతికి ఉట్టిపడేలా తీజ్ పండుగ

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా
- తాండలలో ఘనంగా తీజ్ ఉత్సవాలు
- పెండ్లి కాని యువతులతో మొలకల పండుగ నిర్వహణ
- ప్రతి ఏడాది శ్రావణమాసంలో ఉత్సవాల నిర్వహణ



**ఎల్లారెడ్డి, ఆగస్టు 25 ( లోకంతీరు ) :** బంజారుల కట్టుబొట్టు సంస్కృతీ సంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తున్నది ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి మండలంలోని సోమిర్యగాడ్ తండా, అడవిలింగల్ తాండలలో గిరిజనుల ఆచారాల, సాంప్రదాయాల పండుగ తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. తీజ్ పండుగకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబాతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయిబాబా గౌడ్, శ్రీనివాస్, సిద్ధూ, సాయిబాబా ఆశమొల్ల పాల్గొన్నారు. అనంతరం తీజ్ యొక్క ప్రత్యేక గిరిజనులు (బంజారులు) నిర్వహించుకునే ప్రతి పండుగకూ ఓ ప్రత్యేకత ఉంటుందని అన్నారు. ఈ సందర్బంగా తండా పెద్దలు మాట్లాడుతూ..ప్రతి ఏడాది శ్రావణమాసంలో తీజ్ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. గిరిజన సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకునే పండుగల్లో తీజ్‌కు ప్రత్యేక స్థానం ఉంది. బంజారుల సంస్కృతిని కాపాడుతూ ప్రకృతిని ఆరాధించే మొలకల పండుగ సందడి తండాలు, గ్రామాల్లో ఇప్పటికే ప్రారంభమైంది.తీజ్ వేడుక బతుకమ్మ పండుగనును పోలి ఉంటుంది. పెండ్లికాని యువతులు తొమ్మిదిరోజులపాటు భక్తిశ్రద్ధలతో మట్టిని, మొలకలను ఆరాధిస్తారు. బంజారా మహిళలు, యువతుల ఆటపాటలు, నృత్యా లు, దప్పుల మధ్య భక్తిభావంతో తొమ్మిదిరోజులపా టు ఉపవాసాలు ఉండి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, తండాలు, గ్రామాల్లోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పశువులకు ఎలాంటి వ్యాధులు సోకవద్దని కోరుతూ పూజిస్తారు.

### తండాల్లో పండుగ సందడి

పండుగ ప్రారంభానికి ముందు యువతులందరూ పెద్దల ఆశీర్వాదాలు తీసుకుంటారు. ఇంటింటికీ తిరి గి విరాళాలు సేకరిస్తారు. అంగడికి వెళ్లి గోధుమలు, శనగలు తెచ్చుకుంటారు. గోధుమలను నానబెట్టి మొలకెత్తించేందుకు బుట్టలను అల్లుతారు. ఒక్కో యువతి ఒక్కో బుట్టను తయారు చేస్తారు. ఆ బుట్టలన్నీ ఒకే చోట ఉంచేందుకు పందిరిని ఏర్పాటు చేస్తారు. పుట్టమట్టిని తెచ్చి అందులో పశువుల ఎరువును కలుపుతారు. బంజారుల ఆరాధ్యదైవమైన మేరామ అమ్మవారు, సేవాలాల్ మహారాజ్, సీత్లాభవాని పేర్లతో తయారు చేసిన బుట్టలలో మొదటగా తండాపెద్దల చేత ఎరువు కలిపిన మట్టిని బుట్టల్లో పోయిస్తారు. నానబెట్టిన గోధుమలను మట్టికలిపిన బుట్లలో చల్లుతారు. గోధుమ మొలకలను తీజ్‌గా పిలుస్తారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం బుట్టల్లో నీళ్లుపోస్తారు. ఈ తొమ్మిదిరోజుల పాటు యువతులు ప్రత్యేక ఉపవాసాలతో గడుపుతారు. ఉప్పు,కారం లేని భోజనం చేస్తూ, మాంసాహారానికి దూరంగా ఉంటూ తండానుంచి బయటకు వెళ్లకుండా నియమాలు పాటిస్తారు.



### తొమ్మిదిరోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు

తొమ్మిదిరోజులపాటు రోజుకో పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. నానబెట్టిన శనగలను రేగిముళ్లను గుచ్చే ఒక విలక్షణమైన ఆచారాన్ని బోరడిఝుష్కేరో పేరుతో పిలుస్తారు. గోధుమలను బుట్టలో చల్లడం సాయంత్రం నిర్వహిస్తారు. పెండ్లికాని ఆడపిల్లలు రేగిముళ్లకు శనగలు గుచ్చుతుంటే వారికి బావ వరుస అయినవారు ముళ్లను కదిలిస్తారు. అయినా అమ్మాయిలు సహనంతో శనగలను ముళ్లకు గుచ్చాల్సి ఉంటుంది. తీజ్ ఎంత ఏపుగా, పచ్చగా పెరిగితే తమకు నచ్చిన జీవితభాగస్వామి వస్తారని విశ్వసిస్తారు. ఏడో రోజు రొట్టెలు, బెల్లం కలిపిన ముద్దను మేరామ అమ్మవారికి సమర్పిస్తారు. ఎనిమిదో రోజు బంజారుల ఆరాధ్యదేవతల ప్రతిరూపాలను మట్టితో చేసి పూజిస్తారు. తొమ్మిది రోజుల పాటు ఉపవాస దీక్ష చేస్తూ ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం మొలకలకు నీళ్లు పోస్తూ పూజలు చేస్తారు.చివరిరోజు నిమజ్జనం కనుల పండువగా నిర్వహిస్తారు. వివిధ ప్రాంతాల్లో ఉండే తమ బంధువులను ఆహ్వానిస్తారు. మొలకల బుట్టలను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యువతులు తీజ్‌ను తలపై పెట్టుకుంటారు. తీజ్‌ను పెద్దల తలపాగాలో ఉంచి ఆశీర్వాదాలు తీసుకుంటారు. తీజ్‌బుట్టలను తలపై ఉంచుకొని దప్పుచప్పుళ్లతో సంప్రదాయబద్ధంగా నృత్యాలు చేస్తూ ఆటాపాటలతో బయలుదేరి చెరువుల్లో తీజ్‌ను నిమజ్జనం చేస్తారు.

## ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించిన ఎన్ సీ సీ అధికారులు

**ఎల్లారెడ్డి , ఆగస్టు 25 ( లోకంతీరు ) :** ఎల్లారెడ్డి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలను ఎన్ సీసీ (నేషనల్ కాండిడేట్ కార్ప్ ) యూనిట్ అధికారులు డిచ్ పల్లి 7వ బేటాలియన్ నుండి వచ్చి కళాశాలను సందర్శించారాని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇ. లక్ష్మి నారాయణ తెలిపారు. వచ్చే నెలలో ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 600 మంది ఎన్ సీసీ విద్యార్థిని, విద్యార్థులకు, కళాశాలలో 10 రోజుల పాటు ట్రైనింగ్ నిర్వహిస్తారని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె చంద్ర కాంత్ తెలిపారు. ఎన్ సీసీ యూనిట్ మంజూరు కొరకు కళాశాల భవనం, కంప్యూటర్ ల్యాబ్, క్లాస్ రూమ్స్, బాయ్స్ హాస్టల్, గర్ల్స్ హాస్టల్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సెంటర్, సెమినార్ హాల్ కళాశాలకు ఉన్న ఆటల ప్రాంగణం అన్నిటిని ఎన్








సీసీ అధికారులు పరిశీలించారు. మంజూరుకు కావలసిన అన్ని వసతులు పరిశీలిచారు. ట్రైనింగ్ తర్వాత ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎన్ సీసీ యూనిట్ మంజూరు అయ్యేలా చేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.దేశ రక్షణలో త్రివిధ దళాలు నిర్వహిస్తున్న పాత్ర పట్ల విద్యార్థులకు అవగాహనా కల్పించడానికి సైనిక శిక్షణకు దేశ భక్తి పెంపొందించడానికి ఎన్ సీసీ యూనిట్ పని చేస్తుందని ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ బేటాలియన్ ఎన్ సీసీ అధికారులు సుబేధార్ మేజర్ రచపాల్ సింగ్ , సుబేధార్ ఎస్ సి బాబు ,నాయక్ సుబేధార్ హార్ ప్రీత్ సింగ్,సతేంద్ర జీత్ సింగ్ సార్,కెప్టెన్ డాక్టర్ ఏ బాబు రావు, కళాశాల అధ్యాపక బృందం సిద్దు రాజు , కృష్ణ ప్రసాద్, ప్రవీణ్, సిద్దయ్య విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారు.

## బాన్సువాడ టి.ఎస్.ఆర్.టి.సి రిటైర్మెంట్ ఉద్యోగుల సమావేశం

- స్థానిక అధ్యక్షులు శ్రీ.కౌసర్ అధ్యక్షతన





**బాన్సువాడ నియోజకవర్గం, ఆగస్టు 25 ( లోకంతీరు ) :** బాన్సువాడలో నిన్న మధ్యాహ్నం 12 గంటలకు ఆర్టీసీ డిపో ముందర రిటైర్మెంట్ ఉద్యోగుల సమావేశం స్థానిక అధ్యక్షులు శ్రీ.కౌసర్ గారి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సంఘం కార్యదర్శి శ్రీ.దోసెపల్లి శంకర్ మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం రిటైర్మెంట్ ఉద్యోగులకు 2017 పే స్కేలు ఏరియర్స్ జాప్యం చేయకుండా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్రప్రభుత్వం ఈ.పీ.ఎస్.95 పెన్షనర్ల కు మినిమమ్ పెన్షన్ రు.7500.00 వెంటనే అమలు చేయాలని సూచించారు.ఈ.పీ.ఎస్.95 హయ్యర్ పెన్షన్ గురించి పి.యఫ్.అధికారులు చాలా జాప్యం చేయడం తగదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ద్వారా అందించే ప్రయోజనాలు అందించాలని కోరారు.ఆర్టీసీ యాజమాన్యం రిటైర్మెంట్ కార్మికులకు వచ్చే డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో కౌసర్.అధ్యక్షులు, డి.శంకర్.కార్యదర్శి నాగ్నాథ్, ఫరీద్, వి.గంగారాం, లక్ష్మన్, ఘీరయ్య, లక్ష్మన్, ఇంకా 30 మంది రిటైర్మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

లోకంతీరు

RNI NO. TEL/TEL/2018/76342






నిజామాబాద్, కామారెడ్డి , నిర్మల్, అదిలాబాద్, వరంగల్ సోమవారం 26-08-2024 పేజీలు : 06 వెల ; 3.00

# భక్తి సమాచారం

## గం గణపతయే నమః

### పసుపు గణపతిని ముందుగా ఎందుకు పూజిస్తాం?



సమస్త కార్యములు నిర్విఘ్నంగా జరుగుటకు ముందుగా "విఘ్నేశ్వరుని" పూజించాలి.ఏ పూజ కానీ వ్రతం కానీ ఏ శుభకార్యం కానీ ప్రారంభించే ముందు "పసుపు" విఘేశ్వర పూజ చేయాలి.దానికో కథ వుంది....

పూర్వం "త్రిపురాసురులు" అనే రాక్షసులు వుండే వారు. వారు బ్రహ్మచే అనేక వరాలు పొంది లోకాలన్నిటినీ బాధించసాగారు.ఆకాశంలో "మూడు" నగరాలను నిర్మించుకొని దేవతలను, లోకాలనూ బాధించసాగారు. వీళ్ళ బాధలు భరించలేక దేవతలు, ప్రజలు...''శివుణ్ణి" ప్రార్ధించారు.అపుడు శివుడు రక్షిస్తానని అభయమిచ్చాడు. "శివుడు" ఆలోచించి ఒక ఉపాయాన్ని చెప్పాడు. నందిని ఆ మూడు నగరాలను తన కొమ్ములతో యెత్తి పట్టుకోమన్నాడు.అప్పుడు శివుడు... నంది కొమ్ముల పై యెత్తిన మూడు నగరాలతో సహా త్రిపురాసులను సంహరించాడు.ఆ సమయంలో "నంది" "కొమ్ము" ఒకటి తెగి పడిపోయింది. అదే పసుపుకొమ్ము.దానితో నందికి చాలా దు:ఖం కలిగింది."గణపతి" అప్పుడు ఆ కొమ్ము ఎక్కడ పడిందో వెదికి తెచ్చాడట.కొమ్ము దొరికినందుకు నందికి చాలా ఆనందం కలిగింది.

అది చూచిన శివుడు "నందీ...నీ పసుపు కొమ్ము పడిన చోటున మొలిచిన...."పసుపు కొమ్ముల" తోనే చూర్ణించగా వచ్చిన "పసుపు"తో "పసుపు గణపతి"ని చేసి.....యే పూజకైనా మొదట పూజింప వలసినదే" అన్నాడట...ఆ పసుపు కొమ్ములతో చూర్ణించిన "పసుపు"తోనే తయారుచేసిన పసుపు గణపతికి పూజ మొదలైందట! అందుకే ఆయన "ఆది దేవుడు, "ప్రథమ పూజ్యుడు" అయ్యారు.

**"ఓం గం గణపతయే నమః"**

వినాయకుడి పూజలో మనకు అతి ముఖ్యమైనది మనం మనస్సును పెట్టి స్వామి ఎదురుగా కూర్చొని ధ్యానం చేయడం.వినాయకునకు కుదురుగా కూర్చునే వాళ్ళంటే మహా ఇష్టం! ఎందుకంటే ఆయన స్థిరంగా కూర్చుంటాడు. అందుకే పూజలో స్వామిని ఉద్దేశించి "స్థిరో భవ, వరదో భవ, సుప్రసన్నో భవ, స్థిరాసనం కురు." అని చదువుతారు. అందుకే "గజాననుని" ముందు, రోజూ కూర్చునే ప్రయత్నం చేయండి.అందరూ రోజూ కాసేపు "గణపతి"పూజకి కేటాయించండి.లిమీరు చేసే ప్రతి పనిని శ్రద్ధగా చేయడానికి, జ్ఞాపక శక్తి పెరగడానికి, ప్రతి విషయం త్వరగా అర్ధం అవడానికి ఇది బాగా ఉపకరిస్తుంది, కనుక గణపతి ఆరాధనను మీ నిత్యజీవితంలో భాగం చేసుకొండి.

**పిలిస్తే పలికే దైవం "గణనాథుడు."**

# తిరుమల సమాచారం

తిరుమలలో ఆగస్టు 27న గోకులాష్టమి ఆస్థానం, 28న ఉట్లోత్సవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని సాక్షాత్తు ద్వాపర యుగ పురుషుడైన శ్రీకృష్ణునిగా స్మరించుకుని ఆగస్టు 27వ తేదీన శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుండి 10 గంటల వరకు గోకులాష్టమి ఆస్థానం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీ ఉగ్ర శ్రీనివాస మూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామి వారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు.ఆగస్టు 28న తిరుమలలో ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్ప స్వామి వారు బంగారు తిరుచ్చిపై, శ్రీ కృష్ణస్వామి వారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరిస్తారు. యువకులు ఎంతో ఉత్సాహంతో ఉట్లను కొడుతూ స్వామి వార్లకు ఆనందాన్ని చేకూర్చుతారు. ఈ ఉత్సవాన్ని పురస్కరించుకొని ఆగస్టు 28న శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆర్జిసేవలైన ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.




# సినిమా

## జీ 5 తెరపైకి మరో క్రైమ్ థ్రిల్లర్!

**- ముంబై నేపథ్యంలో సాగే 'ముర్షిద్'**
**- గ్యాంగ్ స్టర్ గా కనిపించనున్న కేకే మీనన్**
**- జీ 5 ద్వారా పలకరించనున్న సిరీస్**
**- ఈనెల 30వ తేదీ నుంచి స్ట్రీమింగ్**

ఓటీటీ ఫ్లాట్ ఫామ్స్ పై థ్రిల్లర్ జోనర్ కి సంబంధించిన కంటెంట్ కి ఒక రేంజ్ లో క్రేజ్ ఉంది. అందువలన ప్రతి ఓటీటీ సంస్థ థ్రిల్లర్ నేపథ్యంలోని కథలను ప్రేక్షకుల ముందుకు తీసుకుని రావడానికి ఉత్సాహాన్ని చూపిస్తోంది. అలా 'జీ 5' ద్వారా ప్రేక్షకులను పలకరించడానికి మరో క్రైమ్ థ్రిల్లర్ రెడీ అవుతోంది .. ఆ సిరీస్ పేరే 'ముర్షిద్'. కేకే మీనన్ ప్రధానమైన పాత్రను పోషించిన సిరీస్ ఇది. నటుడిగా కేకే మీనన్ కి మంచి పేరు ఉంది. ప్రస్తుతం ఆయన వరుస వెబ్ సిరీస్ లతో బిజీగా ఉన్నాడు. కొన్ని రోజుల క్రితమే ఆయన ప్రధానమైన పాత్రను పోషించిన 'శేఖర్ హోమ్స్' జియో సినిమాలో స్ట్రీమింగ్ అవుతోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో నడిచే కథ అది. ఇక 'ముర్షిద్' విషయానికి వస్తే .. అడుగడుగునా అనూహ్యమైన మలుపులతో సాగే క్రైమ్ థ్రిల్లర్ ఇది. 'ముర్షిద్' ముంబైని గడగడలాడించిన ఓ గ్యాంగ్ స్టర్. ముంబై సుల్తాన్ గా అతనికి పేరు. కొన్ని కారణాల వలన ఆయన ఆయుధాలకు .. అక్రమాలకూ దూరంగా బ్రతుకుతూ ఉంటాడు. అయితే మళ్లీ అతను ఆయుధం పట్టుకోవలసిన పరిస్థితి వస్తుంది.'ముర్షిద్' మళ్లీ రంగంలోకి దిగుతాడు. దాంతో అతని శత్రువుల గుండెల్లో గుబులు మొదలవుతుంది. అయితే ఇక్కడ అసలైన ట్విస్ట్ ఏమిటంటే ముర్షిద్ కొడుకు సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ కావడమే. ముర్షిద్ మళ్లీ ఎందుకు ఆయుధం పట్టుకున్నాడు? అందుకు కారకులు ఎవరు? తండ్రీ కొడుకుల మధ్య జరిగే పోరాటం ఎలా ఉండబోతోంది? అనేది కథ. ఈ నెల 30వ తేదీ నుంచి ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది.



## ఆదుకోవడానికి ఆలోచించని హీరో బాలకృష్ణ

**- నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్**
**- బాలూ వలన 'ఆదిత్య 369' దక్కిందన్న నిర్మాత**
**- 'వంశానికొక్కడు' హిట్ తెచ్చిపెట్టిందని వెల్లడి**
**- ఒక దశలో బాగా నష్టపోయానని వ్యాఖ్య**
**- ఆ సమయంలో బాలయ్య చేశాడని వివరణ**

శివలెంక కృష్ణప్రసాద్ .. తెలుగు ఇండస్ట్రీలో సీనియర్ ప్రొడ్యూసర్. చాలా చిన్న వయసులోనే ఆయన నిర్మాణ రంగం వైపు అడుగువేశారు. 1988లో 'చిన్నోడు పెద్దోడు' సినిమాతో, నిర్మాతగా ఆయన ప్రయాణం మొదలైంది. నానీతో 'జెంటిల్ మెన్' .. సుధీర్ బాబు 'సమ్మోహనం' .. సమంతతో 'యశోద' వంటి విజయవంతమైన సినిమాలను నిర్మించినది ఆయనే.తాజాగా తెలుగు వన్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ .. 'ఆదిత్య 369' సినిమాకి నేను నిర్మాతగా ఉండటానికి కారకులు ఎస్పీ బాలుగారు. సింగితం గారి దగ్గర మంచి కథ ఉందని చెప్పి .. నన్ను వెళ్లి కలవమన్నారు. ఆ సినిమాతో బాలకృష్ణగారితో పరిచయం ఏర్పడింది. ఆ తరువాత ఆయనతో 'వంశానికొక్కడు' సినిమా చేశాను. అది కూడా 100 డేస్ ఆడింది" అన్నారు." ఆ తరువాత నేను ఒకటి రెండు సినిమాలు నిర్మించి దెబ్బతిన్నాను. అలాగే ఒకటి రెండు సినిమాలకు సంబంధించిన హక్కులను తీసుకుని నష్టపోయాను. అలాంటి సమయంలో నేను బాలయ్యను కలుసుకుని .. ఇలా ఇబ్బందుల్లో ఉన్నాను ఒక సినిమా చేసి పెట్టమని అడిగాను. ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా 'చేస్తున్నాం' అన్నారు.

"బాలయ్య ఎంతమాత్రం ఆలోచించకుండా నాకు మాటిచ్చిన ఆ క్షణాలను నేను ఎప్పటికీ మరిచిపోలేను. 'భలేవాడివి బాసూ' మాత్రమే కాదు, ఆ తరువాత 'మిత్రుడు'సినిమాను కూడా నాకు చేసి పెట్టారు. అయితే ఆ రెండు ప్రాజెక్టుల విషయంలో ఆయన నాకు ఇచ్చిన ఫ్రీడమ్ ను నేను ఉపయోగించుకోలేకపోయాను" అంటూ చెప్పారు.



అమన్ సెహ్రావత్

Edited ,Printed, Published & Downloaded at S.S Printers & File Makers , Pusalagally, Jawahar Road, Town & Dist. Nizamabad -503001 : Telangana State
www.lokamteeru.com RNI No. TEL/TEL/22018/76342 Editor : Byagal Srinivas Office Address : Chandra Shekar Colony , Nizambadad -